APTEL/25/A2843

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :01 సంచిక :42 ప్రకాశం బుధవారం 06-11-2025 పేజీలు:4 వెల:2/-

క్రైమ్ కౌంటర్

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349



# అమరావతికి తీపికబురు.. మరో రూ. 32,500 కోట్లు..

- అమరావతి అభివృద్ధికి మరో రూ. 32,500 కోట్లు
- ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి రుణం
- అమరావతి అభివృద్ధి పనుల్లో పెరగనున్న వేగం

అమరావతి అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. పనుల్లో వేగం పెంచేందుకు మరో రూ. 32,500 కోట్ల నిధుల సమీకరణకు సిద్ధమైంది. ఈ మేరకు ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నాబార్డు, ఎన్ఏబీఎఫ్ఐడీ, ఏపీపీఎఫ్సీల నుంచి రుణాల ద్వారా నిధులు సమకూర్చు కోవాలని సీఆర్డీఏ నిర్ణయించింది. ఇప్పటికే రూ. 26,000 కోట్ల రుణం తీసుకున్న సీఆర్డీఏ.. మరిన్ని నిధుల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ నిధులు వస్తే అమరావతి అభివృద్ధి పనుల్లో వేగం పెరగనుంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అభివృద్ధిచేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాల్లో నిధులు సేకరించి.. అనేక పనులు ప్రారంభించింది. తాజాగా మరిన్ని నిధుల సమీకరణకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా రూ. 32,500 కోట్ల నిధులు సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. అందుకోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నాబార్డు సహాత పలు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవాలని నిర్ణయించింది. కాగా, ఇప్పటికే సీఆర్డీఏ ప్రపంచ బ్యాంకు, ఏడీబీల నుంచి రూ.15,000 కోట్లు రుణం తీసుకుంది. హడ్కో నుంచి తీసుకున్న రూ.11 వేల కోట్లతో కలిపి మొత్తం రూ.26,000 కోట్ల లోన్ తీసుకుంది. ఇప్పుడు మరిన్ని నిధుల సమీకరణ కోసం ప్రయత్నిస్తోంది. ఈ రూ. 32,500 కోట్లలో.. ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ) సంయుక్తంగా రూ. 14,000 కోట్ల రుణం మంజూరు చేయనున్నాయి. ఇక నేషనల్ బ్యాంక్ ఫర్ ఫైనాన్సింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ (ఎన్ఏబీఎఫ్ఐడీ) నుంచి రూ. 10,000 కోట్లు నిధులు సమకూరనున్నాయి. నాబార్డు రూ. 7000 కోట్లు సమకూర్చనుండగా.. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఏపీపీఎఫ్సీ) రూ. 1500 కోట్లు మంజూరు చేయనుంది. ఏపీపీఎఫ్సీ ఇవ్వనున్న లోన్‌పై ఇప్పటికే ఒప్పందం కూడా కుదిరిన విషయం తెలిసిందే. అమరావతి ప్రాజెక్టుపై ప్రపంచ బ్యాంకు మొదటినుంచి సానుకులంగానే ఉంది. రాజధాని నిర్మాణం కోసం లోన్ ఇచ్చేందుకు 2019కి ముందు నుంచే సిద్ధంగా ఉంది. మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో పనులు ముందుకు సాగకపోవడం వల్ల.. ఈ ప్రక్రియ నిలిచిపోయింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. ప్రపంచ బ్యాంకుతో సంప్రదింపులు జరిపారు. ఈ నేపథ్యంలో రూ.15,000 కోట్లు లోన్ ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది.ఈ మొత్తంలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సంయుక్తంగా సుమారు రూ.13,500 కోట్లు ఇచ్చాయి. మిగతా రూ.1,500 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. కాగా, ఈ నిధితులతో సీఆర్డీఏ 50 పనులు చేపడుతుతోంది.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా



## వాహన తనిఖీలు చేపట్టిన కంభం ఎస్ఐ నరసింహారావు



క్రైమ్ కౌంటర్ న్యూస్. ప్రకాశం జిల్లా...

కంభం పట్టణ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై మంగళవారం ఎస్ఐ నరసింహారావు వాహన తనిఖీలు నిర్వహించారు.ఙ

## తుఫాను దెబ్బకు కూలీల కష్టాలు



**తుఫాను దెబ్బకు కూలీల కష్టాలు: తర్లుపాడు మహిళా కార్మికులు ప్రత్యామ్నాయం కోసం ఆందోళన** ఙతర్లుపాడుఙ క్రైమ్ కౌంటర్ న్యూస్... పకాశం జిల్లా... వర్షాకాలంలో అధిక వర్షపాతం మరియు తుఫాను కారణంగా తర్లుపాడు మండలంలో వ్యవసాయ పనులు తీవ్రంగా దెబ్బతినడంతో, మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామానికి చెందిన మహిళా కూలీలు జీవనోపాధి కోసం పక్క మండలాలైన కుర్చేడు మరియు దొనకొండ మండలాలకు రైలు మార్గం ద్వారా పనులకు వెళ్లవలసి వస్తోంది.పంట నష్టం, పని కొరత ఈ సంవత్సరం తర్లుపాడు మండలంలో భారీ వర్షాలు కురవడంతో రైతులు తక్కువ మోతాదులో పంటలు వేశారు. ముఖ్యంగా, వేసిన మిరప, పొగాకు, మరియు కంది పంటలు సైతం తుఫాను కారణంగా నీటమునిగి తీవ్రంగా నష్టపోయాయి. 'పంటలునీటమునిగిపోవడంతో, కలుపు తీసే పనులకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఈసారి వ్యవసాయ పనుల దొరకడం కష్టంగా మారేలా ఉంది,'' అని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కూలీల వలస, ప్రభుత్వానికి విజ్ఞప్తిపంట నష్టం వల్ల కూలీలకు పని దొరకకపోవడంతో, తర్లుపాడు మహిళా కూలీలు ఉపాధి కోసం ఇతర మండలాలపై ఆధారపడవలసి వస్తోంది. అంతేకాకుండా, తుఫాను కారణంగా భూమిలో తేమ ఆరడానికి సమయం పడుతుండటంతో, తదుపరి సేద్యపు పనులు ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని, ఇది రైతులతో పాటు రైతు ఆధారిత కూలీలకు కూడా పెద్ద నష్టం కలిగించవచ్చని అంచనా.ఈ క్లిష్ట పరిస్థితుల్లో, తమ కుటుంబాలను పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న మహిళా కూలీలు, ప్రభుత్వం తక్షణమే స్పందించి, వారికి ప్రత్యామ్నాయ పనులను కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అయ్యప్ప స్వామి సేవా



అయ్యప్ప స్వామి సేవా సమితి సేవలు ప్రశంసనీయం..

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణం లోనికనిగిరి రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి మాలధార భక్తులకు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా మాల ధరించిన భక్తులకు భోజనం వడ్డించి, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదానం అని పేర్కొన్నారు. ప్రతి ఏటా అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు దాతల సహకారం తో భక్తులకు అన్నదానం చేయడం చాలా గొప్ప సేవా కార్యమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని అన్నారు.ఇలాంటి భక్తి పరమైన సేవా కార్యక్రమాలకు తాను ఎల్లప్పుడూ స హా-

## కార్తీక పౌర్ణమి సందర్భంగా



క్రైమ్ కౌంటర్ న్యూస్ .. ప్రకాశం జిల్లా...

కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు లోని శ్రీ కాశి నాయన ఆశ్రమం నందు కొబ్బరికాయ కొట్టి అన్నదానాన్నిప్రారంభించిన శ్రీ కాశినాయన ఆలయ కమిటీ గౌరవాధ్యక్షురాలు, శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు చేపట్టిన కంభం ఎస్ఐ నరసింహారావు



వాహన ధ్రువపత్రాలు, డ్రైవర్ లైసెన్స్ వంటివి పరిశీలించి, నిబంధనలు పాటించని వాహ నదారులకు జరిమానా విధించారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కనుక నిబంధనలు పాటిస్తూ వాహ నాలు నడపాలని ఆయన సూచించారు....

## మండల అధ్యక్షులు ఎన్నిక



కందుకూరు మండల అధ్యక్షులు ఎన్నిక

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మాం కందుకూరు రూరల్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో కందుకూరు డివిజనల్ అధ్యక్షులుగా చీదెళ్ళ వేణుగోపాలరావు, కందుకూరు మండలం అధ్యక్షులుగా తటవర్తి శివన్నారాయణ, ప్రధాన కార్యదర్శిగా గాదం శెట్టి మణికుమార్,కోశాధికారిగా మోదదుగు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పాలూరి వెంకట ప్రసాద్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ముక్కాల మయూర్ నాథ్ లను బుధవారం నియమించారు.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ ఏ ఎంరాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరి వెంకట సుధాకర్ రావు, తటవర్తి బీబీ జానమ్మ, ప్రకాశం జిల్లా కోశాధికారి డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, కందుకూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కోట నరసింహం, కాకుమాని ప్రవీణ్ కుమార్,%=ూ% రాము, బొగ్గవరపు బాల,యిన్నమూరి శ్రీనివా సులు,సునీల్, రమేష్, భరత్, కృష్ణ, గోల్డ్ శీను తదితర ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు.

## నైపుణ్యా పోటీలు

మండలస్థాయిలో విద్య కోర్సు నైపుణ్య పోటీలు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు విద్యార్థులు లోసాంకేతిక పరిజ్ఞానం పట్ల నైపుణ్యం పెంపొందాలని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానో పాధ్యాయులు యమ్ . నరసింహ




మూర్తి , ఇంచార్జి ప్రధానోపాద్యాయు లు యమ్ . రమణయ్య స్టాఫ్ సెక్రటరీ సిచే. వెంకటేశ్వర్లు రాంబాబు బాలా సరస్వతి తదితరులు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలో విద్యార్థులు ఎలక్ట్రానిక్స్ కోర్సు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సు లా స్కిల్ కాంపిటీషన్ తదితర అంశాలపై నమూనా ప్రదర్శనలు బుధవారంఎంతో ఆకట్టుకున్నాయి. వారు మాట్లాడుతూ విద్యార్థులను నైపుణ్య ఆధారిత విద్యలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, ప్రాక్టికల్ డెమోస్, టూల్ ఐడెంటిఫికేషన్, కస్టమర్ సర్వీస్, ఎలక్ట్రానిక్ సర్క్యూట్ అసెంబ్లింగ్ వంటి అంశాల్లో ప్రతిభ చాటారు. స్కిల్స్ నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా నిత్యజీవితంలో ఎంతో తోడ్పడుతాయని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సజనాత్మకతను నైపుణ్యాన్ని ప్రశంసించారు. విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు అందజేయబడ్డాయి.ఈ ప్రోగ్రామ్ నీ విజయవంతం చేసిన సిచ్. ప్రతాపరెడ్డి పి.ప్రసాద రావు లను ప్రధానోపాధ్యాయులు నరసింహ మూర్తి అభినందించారు.

## సాంకేతిక ప్రతిభతో



సాంకేతిక ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు...

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందు కూరు:,నవంబర్ 4న కడపలోని కేఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ఇన్నోవేషన్ 2025 కంపిటిషన్ సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుండి అనేక కాలేజీల విద్యార్థులు తమ ప్రతిభను ఆవిష్కరించిన ఈ పోటీలో, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ, కందుకూరు విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు సాధించారు. సి.ఎస్.ఈ-ఏఐ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు పవన్, రాఘవేంద్ర, గణేష్, మణికుమార్ రూ పొందించిన "మల్టీపర్పస్ బ్యాటరీ ఆపరేటెడ్ వెహికిల్ కమ్ ఇంటర్‌కల్టివేటర్" ప్రాజెక్ట్ సాంకేతికతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. వ్యవసాయ అవసరాలకు తో డ్పడే విధంగా రూపొందిన ఈ ప్రాజెక్ట్ అందరి ప్రశంసలు అందుకుంది.ఈ ప్రా జెక్ట్ వెనుక ఉన్న మార్గదర్శక శక్తి ఆర్ %డ% డీ డీన్ డా. ముప్పా లక్ష్మణరావు. వారి మార్గదర్శకత్వంలో రూపొందిన ఈ ప్రాజెక్ట్‌ను పరిశీలించి మెచ్చిన కేఎస్ ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విద్యార్థులకు అభినందన పత్రాలను అందజేశా-రు.తదనంతరం ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ విజయ్ శ్రీనివాస్ విద్యార్థులు మరియు డా. లక్ష్మణరావును అభినందించారు. ఇలాంటి ఆవిష్కరణాత్మక ఆలోచనలే రేపటి భారత సాంకేతిక భవిష్యత్తు. ఈ స్ఫూర్తిని కొనసాగించి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని జాతీయ స్థాయిలో గర్వకారణంగా నిలపాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు పాల్గొని విద్యార్థులనుఅభినందిం చారు.

## వివాహ శుభాకాంక్షలు



బి ఎన్ సి కి వివాహ శుభాకాంక్షలు తెలిపిన...

అంచూరి వెంకటరెడ్డి (టిడిపి మండల ఉపాధ్యక్షుడు) పామూరు, నవంబర్ 5, క్రైం కౌంటర్ పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు దంపతులకు పామూరు మండల టిడిపి మండల ఉపాధ్యక్షుడు అంచూరి వెంకటరెడ్డి వివాహ శుభాకాంక్షలు ను తెలిపారు. అనంతరం అంచూరి వెంకటరెడ్డి మిత్రబృందం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మాలపాటి వెంకటేశ్వర రెడ్డి, ఓగూరు నరసింహారావు, ఫత్తు మస్తాన్, కావేరి రసూల్, గంధం హరిబాబు, తదితరులుపాల్గొన్నారు.

## రగ్గులు పంపిణీ



డాక్టర్ ఉగ్ర వివాహ సందర్భంగా రగ్గులు పంపిణీ...

మెంటా నరసింహారావు (టిడిపి టౌన్ అధ్యక్షుడు) పామూరు, నవంబర్ 5, క్రైం కౌంటర్ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నర సింహారెడ్డి వివాహ వేడుక సందర్భంగా ఇటీవల వచ్చినటువంటి మెందా తుఫాన్ లో నష్టపోయినటువంటి నెల్లూరు రోడ్ లోని యానాది సంఘం లో పామూరు టౌన్ యూత్ అధ్యక్షుడు మెంట నరసింహారావు ఆధ్వర్యంలో రగ్గులు మరియు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంచేశారు.

## శ్రీ కోదండ రామాలయంలో



శ్రీ కోదండ రామాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, కార్తీక పౌర్ణమి సందర్భంగా కందుకూరు శ్రీ కోదండ రామాలయం లో ప్రతి పౌర్ణానికి నిర్వహించే విధంగా కార్తీక పౌర్ణమి రోజు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎంతో వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. పౌర్ణమి కావడంతో వ్రతంలో పెద్ద సంఖ్యలో భక్తులు కూర్చున్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకాంక్షలు



కంభంలో రోడ్డు ప్రమాదం ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా...

కంభం మండలంలో తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కంభం అర్ధవీడు వెళ్లే రోడ్డులోని %ూదీవీ% చర్చ్ సమీపంలో ఆటో మరియు ద్విచక్ర వాహనం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. సాక్షుల సమాచారం ప్రకారం ఆటో డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడుపుతున్నట్లు సమాచారం. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.....

# రాత్రిపూట బస్సు





కందుకూరు సింగరాయకొండ రాత్రిపూట బస్సు సర్వీసు ప్రారంభం..

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ప్రజల అవసరాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా పరిపాలించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో బుధవారం కందుకూరు సింగరాయకొండ రాత్రిపూట తిరిగే బస్సు సర్వీస్ ను ఆర్టీసీ అధికారులతో జెండా ఊపిఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల క్రితం బస్ సర్వీస్ ఉండేదని, తరువాత దాన్ని ఆపివేయడం జరిగిందని, ఇప్పుడు తిరిగి ప్రజల సౌకర్యం కోసం కందుకూరు సింగరాయకొండ రాత్రిపూట బస్సు సర్వీసు ను తిరిగి ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని గారు తెలిపారు.కూటమి ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రజల అవసరాలను తెలు సుకొని వాటికి అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు..కందుకూరు నియోజకవర్గంలో ఎక్కువ మంది సుదూర ప్రాంతాలకు వెళ్లడానికి రైలు మార్గా న్ని ఎంచుకుంటారని వారు సింగరాయకొండ రైల్వే స్టేషన్ లో రాత్రిపూట దిగిన తర్వాత కందుకూరు నియోజకవర్గం రావడానికి చాలా ఇబ్బందులు పడుతున్నా రని, ప్రజలు నా దృష్టికి తీసుకువచ్చిన మరుక్షణం ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తక్షణం బస్సు సర్వీసు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు.ఈ బస్సు సర్వీస్ తిరిగి ప్రారంభించినందుకు ప్రజలు అభినందనలను తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి తెలుగు నాడు కార్మిక సంఘం నాయకులు, ఆర్టీసీ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, కూనం నరేంద్ర, షేక్ మున్నా, ముచ్చు శ్రీనివాసరావు, మురారిశెట్టి సుధీర్, కొత్తూరి వెంకట సుధాకర్, షేక్ రూబీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవం



శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో కార్తీక దీపోత్సవం

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఉదయం ఆలయంలో ఏర్పాటు చేసిన శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఉభయ దాతలుగా సురేష్ రెడ్డి దంపతులు వ్యవహరించారు. శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఎంతో వైభవంగా శివలింగానికి అభిషేకం నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల చేత శివునికి అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఎంతో కన్నుల పండుగ దీపోత్సవం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కార్తీక్,కొత్తపల్లి సురేష్ దంపతులు,అమ్మవారి భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు వెడల్పు



రోడ్లు వెడల్పు లాంటి కార్యక్రమాలలో సహకారం అందించాలి.. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

ఎమ్మెల్యే సమక్షంలో టిడిపిలో చేరిన మురారి శెట్టి శ్రీకాంత్, మరో 30 కుటుంబాలు

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు అండగా నిలబడేలా నిర్ణయాలు తీసుకుంటుందని, జిఎస్టి రేట్లు తగ్గించడం వారికి గొప్ప ఊరట కలిగించే అంశమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖుడు, వైసిపి నాయకుడు మురారిశెట్టి శ్రీకాంత్, తన అనుచరులతో కలిపి ఆయనసమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని పెద్ద బజారులో గల రామాలయం కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన వారందరికీ పసుపు కండువాలుకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయంగా ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిఎస్టి రేట్లు తగ్గించడం ద్వారా వ్యాపార వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అమరావతిలో ప్రతిష్టించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయని చెప్పారు. అలాగే ఆర్యవైశ్యుల దైవం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో ఆర్యవైశ్యులు తన గెలుపు కోసం సంపూర్తిగా సహాయ సహకారాలు అందించారని, తమ కుటుంబాలలో ఒక సభ్యుడిగా భావించి ఎన్నికల్లో అండగా నిలబడ్డారని సంతోషం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యులకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుగా అండగా నిలబడతారని స్పష్టం చేశారు. మురారిశెట్టి శ్రీకాంత్ చేరికతో పట్టణంలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం పెరిగిందన్నారు. అందరం కలిసి కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిద్దామని, తనతో కలిసి రావాలన కోరారు. రోడ్లు వెడల్పు చేయటం లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఆర్యవైశ్య పెద్దలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ముఖ్యంగా గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన కందుకూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు యువనేతనారా లోకేష్ సారథ్యంలో కందుకూరు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతోందని అన్నారు. రామాయపట్నం పోర్టు మరో ఐదారు నెలల్లో ప్రారంభమవుతుందని, సుమారు లక్ష కోట్లతో బీపీసీఎల్, 50 వేల కోట్లతో ఇండోసోల్ పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని చెప్పారు. రాబోయే మూడున్నర ఏళ్లలో ఇంతకుముందు ఎన్నడూ లేనివిధంగా కందుకూరు అభివృద్ధి పథంలో దూసుకు వెళ్లడం ఖాయమని, ప్రజలకు సేవ చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాననీ తెలిపారు. కొత్తగా పార్టీలో చేరిన మురారిశెట్టి శ్రీకాంత్, అతని వెంట నడిచి వచ్చిన వారందరికీ పార్టీలో మంచి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారికి సూచించారు. మురారి శెట్టి శ్రీకాంత్ తో పాటుమురారి శెట్టి శ్రీనివాసులు, అప్పల మధుసూదన్, మురారి శెట్టి సుమంత్, మద్దాలి యశ్వంత్, మాదడుగు సాయి స్వరూప్, దాగిపర్తి జగదీష్, కనమర్లపూడి మురళి, చిన్ని శివశంకర్, గుర్రం సింగయ్య, వేముల శ్రీనివాసులు, దేవకి సత్యనారాయణ, గాల్ల శ్రీనివాసులు, చీదెళ్ళ ప్రసాద్, తటవర్తి వెంకటేశ్వర్లు, దాగిపర్తి క్రాంతి, గుర్రం వంశీకృష్ణ, పేటేటి లక్ష్మీనారాయణ, సామి రూప్ కుమార్, అనుమాలశెట్టి రమేష్, మురారి శెట్టి శ్రీను మరి కొన్ని కుటుంబాల వారు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, నార్నె రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను, ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు, కొత్తూరి వెంకట సుధాకర్, కొత్త నరేంద్ర, చీదెళ్ల పిచ్చయ్య, పాదర్తి నారాయణ, చీదెళ్ళ వేణు, ఇన్నమూరి నరసింహం, గుర్రం అల్లూరయ్య, కనమర్లపూడి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసిబి అధికారులు రికార్డులు తనిఖీ

ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి ఏసిబి అధికా రులు రాగానే కిటికిలో నుండి రూ 30 వేలను ఓ వ్యక్తి విసిరి వేసారు. కార్యాల య బాత్రూమ్ లో రూ 10 వేలను ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రికార్డులను పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత వివరాలను తెలియజేస్తామనిఎసిబి సిఐ తెలిపారు.

# రజనీకాంత్‌తో కమల్ హాసన్ సినిమా.

- తలైవర్ 173 అఫీషియల్...?
- 28 ఏళ్ల తర్వాత క్రేజీ కాంబో రిపీట్...



సూపర్ స్టార్ రజనీకాంత్, యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కాంబోలో ఓ సినిమా రానున్నట్టు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. దీనికి డైరెక్టర్ ఎవరంటూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. లోకేష్ కనగరాజ్ అని, ప్రదీప్ రంగనాథన్ అని, సుందర్ అని.. ఇలా చాలామంది దర్శకుల పేర్లే తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో రజనీతో చేయబోయే సినిమాని కమల్ అధికారికంగా ప్రకటించారు. ''సుందర్ సి దర్శకత్వంలో రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్ పై కమల్ హాసన్ నిర్మించే మాగ్నమ్ ఓపస్ చతలైవర్173 లో సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రధాన పాత్ర పోషించనున్నారు. ఈ ల్యాండ్ మార్క్ కలయిక భారతీయ సినిమాలో రెండు ఉన్నత శక్తులను ఏకం చేయడమే కాకుండా, రజనీకాంత్ - కమల్ హాసన్ మధ్య ఐదు దశాబ్దాల స్నేహం, సోదరభావాన్ని సెలబ్రేట్ చేయనుంది. ఇది రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ 44 సంవత్సరంలో సుందర్ సి దర్శకత్వంలో కమల్ - ఆర్ మహేంద్రన్ నిర్మాణంలో రజనీకాంత్ మ్యాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ ని ఏకం చేస్తుంది. 2027 పొంగల్ సందర్భంగా రెడ్ జెయింట్ మూవీస్ ద్వారా ఈ చిత్రాన్ని గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధం చేస్తున్నాం'' అని మేకర్స్ ప్రకటనలో పేర్కొన్నారు.రజనీకాంత్ - కమల్ హాసన్ కలిసి నటించబోతున్నారని అనుకుంటే పొరపాటే. ఈ సినిమాలో రజనీ హీరోగా నటిస్తుంటే, కమల్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. 'తలైవర్ 173' (చ%ప్త్రుశ్రీుఅ-ఝుతీ%173) వర్కింగ్ టైటిల్‌తో కమల్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. సుందర్. సి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై కమల్ హాసన్ ఈ మూవీని నిర్మించనున్నారు. 2027 సంక్రాంతికి రిలీజ్ చేయనున్నట్లు తెలిపారు.

# మహేష్ బాబు గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్..

ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్..
స్పెషల్ వీడియోతో అనౌన్స్ చేసిన రాజమౌళి కుమారుడు..



సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కోసం యావత్ సినీ అభిమానులు ఇంట్రెస్టింగ్ గా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతానికి '%ఖావీదీ% 29', గ్లోబ్ ట్రాటర్ వంటి వర్కింగ్ టైటిల్స్ తో పిలుచుకుంటున్న ఈ మూవీ అప్డేట్ కోసం కళ్లు కాయలు కాచేలా వేచి చూస్తున్నారు. నవంబర్ లో అప్డేట్ ఉంటుందని రాజమౌళి స్వయంగా ప్రకటించడంతో, ఈ మూవీ ఈవెంట్ కి సంబంధించి అనేక వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈవెంట్ వివరాలను రాజమౌళి తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. మహేష్ బాబు - ఎస్.ఎస్ రాజమౌళి మూవీ ఈవెంట్ హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో నవంబర్ 15వ తేదీన ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఎస్.ఎస్ కార్తికేయ వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పెషల్ వీడియోను పోస్టు చేశారు. ''సమయం దగ్గర పడింది.. ఈ బిగ్ మూమెంట్ ని జరుపుకోవడానికి ఇంత కంటే మంచి ప్లేస్ ఇంకేముంటుంది? నవంబర్ 15న రామోజీ ఫిల్మ్ సిటీలో చాలా ప్రేమ, చాలా ఉత్సాహంగా.. ఇదంతా మీ కోసమే...ప్రపంచం ఇప్పుడు 'గ్లోబ్ ట్రాటర్' చుట్టూ తిరుగుతుంది'' అని కార్తికేయ పేర్కొన్నారు.

## 'అఖండ 2' ఫస్ట్ సింగిల్ అప్‌డేట్...



బాలకృష్ణ, బోయపాటి కాంబోలో వస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాపై అంచ నాలు మామూలుగా లేవు. డిసెంబర్ 5న విడుదల కానున్న ఈ చిత్రం ప్రమోషన్స్ వేగ వంతం అయ్యాయి. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారు. 'ది తాండవం' అనే ఫస్ట్ సింగిల్ ప్రోమో నవంబర్ 7న రానుంది. థమన్ అందించిన ఈ పాట గూస్ బమ్స్ తెప్పించేలా ఉంటుందని టాక్. నటసింహం నందమూరి బాల కృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా 'అఖండ 2: తాండవం'. బ్లాక్‌బస్టర్ అఖండ సీక్వెల్ గా రూపొందుతున్న ఈ చిత్రం కోసం అభి మానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా ఈ సినిమాని విడుదల చేయనున్నారు. ప్రమోషన్స్ విషయంలో ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉన్న మేకర్స్.. ఇప్పుడిప్పుడే వేగం పెంచుతున్నారు. కార్తీక పౌర్ణమి సంద ర్భంగా తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారు. 'అఖండ 2: తాండవం' సినిమా సరిగ్గా మరో నెల రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటి వరకూ బయటకు వచ్చిన ఫస్ట్ లుక్, గ్లింప్స్, ఇతర పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాకపోతే రిలీజ్ డేట్ దగ్గర పడుతున్నా ఇంతవరకూ ఒక్కపాట కూడా లాంచ్ చేయకపోవడంతో అభిమానులు నిరాశ చెందారు. ఈ నేపథ్యంలో ఫస్ట్ సింగిల్ విడుదల చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. 'ది తాండవం' అనే పాటని రిలీజ్ చేయనున్నట్లు అధికారికం గా ప్రకటించారు. నవంబర్ 7న 'ది తాండవం' సాంగ్ ప్రోమోని లాంచ్ చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది. డివోషనల్ గర్జనకు సిద్ధంగా ఉండండి.. థమన్ తుఫాను రాబోతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలయ్య అఘోరా పాత్రకి సంబంధించిన చిన్న గ్లింప్స్ వదిలారు. ఇది పవర్‌ఫుల్ టైటిల్ సాంగ్ అని తెలుస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ థమన్ గూస్ బమ్స్ తెప్పించే అద్భుతమైన ట్యూన్ కంపోజ్ చేసినట్లుగా ఇన్సైడ్ టాక్.

## 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీకి షాక్..





రష్మిక మందన్న నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా నవంబర్ 7న థియేటర్లలో విడుదల కానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ఈ రొమాంటిక్ డ్రామా తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుని %ఖ/ఙా% సర్టిఫికేట్ పొందింది. 138 నిమిషాల నిడివి ఉన్న ఈ సినిమాలో కొన్ని రొమాంటిక్, ముఖ్యంగా లిప్ లాక్ సీన్లను సెన్సార్ బోర్డు కట్ చేసినట్లు సమాచారం. అలాగే కొన్నింటిలో 'ఫక్' పదాన్ని తగ్గించారు. ఈ మార్పులతో సినిమా ఎమోషన్ మీద ప్రభావం పడుతుందా అనే అంశంపై అభిమానుల్లో చర్చ జరుగుతోంది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు వరుస సినిమాల్లో నటిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది స్టార్ హీరోయిన్ రష్మిక మందానా . ఇటీవలే 'థామా'తో ప్రేక్షకుల్ని పలకరించిన రష్మిక మరో రెండు రోజుల్లో (నవంబర్ 7) మరో చిత్రంతో వచ్చేందుకు సిద్ధమైంది. ఎమోషన్, ప్రేమ, బోల్డ్ లేయర్స్‌తో కూడిన కథాంశంతో రూపొందిన 'ది గర్ల్ ఫ్రెండ్' మూవీ శుక్రవారం విడుదల కాబోతోంది. రష్మిక నటించిన ఈ మూవీ లేడీ ఓరియెంటెడ్ ఎమోషనల్ రొమాంటిక్ డ్రామాగా ఉండబోతున్నట్లు చిత్ర బృందం ముందుగానే తెలిపింది. ఈ కారణంగా అభిమానుల్లో, ముఖ్యంగా యువ ప్రేక్షకుల్లో సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ చిత్రంలో దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తుండగా, రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేమలో వచ్చే భావోద్వేగాలు, విడిపోవడం వల్ల కలిగే బాధ, రిలేషన్లో ఎదురయ్యే ఒత్తిడులు, ఆత్మగౌరవం, కుటుంబ బంధాలు వంటి వాస్తవానికి దగ్గరగా ఉన్న అంశాలతో కథ సాగుతుందని ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలు సూచిస్తున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ధీరజ్ మొగిలినేని మరియు విద్య కొప్పినీడి నిర్మించారు. ట్రైలర్‌తో 'ఇంత క్యారెక్టర్ లెస్ కూతురు' అనే డైలాగ్ వైరల్ కావడంతో రాహుల్ రవీంద్రన్ ఎటువంటి కథతో సినిమా తీశాడో అని ప్రేక్షకుల్లో సైతం ఆసక్తి నెలకొంది.జ

## రవితేజ ఈసారి సరికొత్త జోనర్‌లో..



మాస్ మహారాజా రవితేజ వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నారు. హిట్టు ఫ్లాప్ లను పట్టించుకోకుండా వరుస సినిమాలు చేస్తున్నారు. ఓ సినిమా సెట్స్ మీద ఉండగానే ఇంకో చిత్రాన్ని ప్రారంభిస్తున్నారు. ఇటీవలే 'మాస్ జాతర' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రవితేజ.. ప్రస్తుతం కిషోర్ తిరుమల డైరెక్షన్ లో ఓ సినిమా చేస్తున్నారు. దీని తర్వాత ఆయన నటించబోయే ప్రాజెక్ట్స్ గురించి ఓ క్రేజీ న్యూస్ చక్కర్లు కొడుతోంది. రవితేజ ఈసారి ఓ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ మూవీ చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఏడాది పొడవునా బిజీగా ఉండే హీరోలలో మాస్ మహారాజా రవితేజ ఒకరు. రిజల్ట్ తో సంబంధం లేకుండా వరుస సినిమాలు చేసుకుంటూ వస్తుంటారు. హిట్ వచ్చినప్పుడు పొంగిపోవడం, ఫ్లాప్ పడినప్పుడు కుంగిపోవడం ఆయనకు అలవాటు లేదు. ఎంత పెద్ద డిజాస్టర్ సినిమా పడినా, వెంటనే దాన్నుంచి బయటకి వచ్చి తదుపరి మూవీపై దృష్టి పెట్టడం రవితేజ నైజం. లేటెస్టుగా 'మాస్ జాతర' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆయన.. ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ నడుస్తోంది. రవితేజ ప్రస్తుతం కిషోర్ తిరుమల దర్శకత్వంలో '%=ు% 76' సినిమాలో నటిస్తున్నారు. దీని తర్వాత డైరెక్టర్ శివ నిర్వాణతో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో ఓ సినిమా చేస్తారని సమాచారం. అలానే సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో 'మ్యాడ్ స్క్వేర్' ఫేమ్ కళ్యాణ్ శంకర్ తో ఓ సూపర్ హీరో మూవీ ఉంటుందని ఇది వరకే వెల్లడించారు. అయితే ఇప్పుడు దర్శకుడు వశిష్ఠ మల్లిడితో ఓ సినిమా కోసం చేతులు కలుపుతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. 'బింబిసార' సినిమాతో డైరెక్టర్ గా పరిచయమైన హీరో వశిష్ట.. తొలి ప్రయత్నంతోనే మంచు సక్సెస్ అందుకున్నారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవితో 'విశ్వంభర' మూవీ చేస్తున్నారు. ఆల్రెడీ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. గత సంక్రాంతికి రిలీజ్ చేయాలనుకున్న ఈ చిత్రం, వచ్చే సంక్రాంతికి కూడా రావడం లేదు. సమ్మర్ లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ గ్యాప్ లో నెక్స్ట్ ప్రాజెక్ట్ ని సెట్ చేసుకుంటున్న వశిష్ఠ.. ఇటీవలే రవితేజకి ఓ కథ చెప్పినట్లుగా టాక్. వశిష్ఠ చెప్పిన స్టోరీకి రవితేజ సైడ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందట. ఆల్మోస్ట్ ఈ కాంబో ఫిక్స్ అయినట్లేనని అంటున్నారు. ఇదొక సైన్స్ ఫిక్షన్ మూవీ అని, భారీ బడ్జెట్ తో తెరకెక్కనుందని చెప్పుకుంటున్నారు. 'బింబిసార', 'విశ్వంభర' వంటి రెండు సోషియో ఫాంటసీ సినిమాలు చేసిన వశిష్ఠ.. ఇప్పుడు ఒక మంచి సైన్స్ ఫిక్షన్ యాక్షన్ స్క్రిప్ట్ రెడీ చేశారట. రవితేజ గతంలో ఇదే జోనర్ లో 'డిస్కో రాజా' అనే సినిమా తీస్తే డిజాస్టర్ గా మారింది. అయినప్పటికీ వశిష్ఠ నేరేట్ చేసిన కథ నచ్చడంతో, మరోసారి సైన్స్ ఫిక్షన్ జోనర్ లో చేయడానికి సిద్ధపడుతున్నారని టాక్. ఇందులో నిజమెంతనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఆగాల్సిందే.

## మీరు కూడా కాపీ కొడతారా రెహమాన్ సార్..



రామ్ చరణ్ 'పెద్ది' సినిమా మొదటి సింగిల్ ప్రోమో విడుదలైంది. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ పాటపై కాపీ ఆరోపణలు వస్తున్నాయి. 'రచ్చ' సినిమాలోని 'వానా వానా' పాటను కాపీ చేశారని నెటిజన్లు విమర్శిస్తున్నారు. అయితే చిన్న వీడియో చూసి ట్రోలింగ్ చేయడం తగదని, ఫుల్ సాంగ్ విడుదలయ్యాక ఈ కామెంట్స్ కి తెర పడుతుందని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

## ప్రధాని మోదీని కలిసి భారత మహిళా క్రికెటర్లు..

**పీఎం మోదీని కలిసి భారత మహిళా క్రికెటర్లు**
**వరల్డ్ కప్‌తో ఫొటోలకు ఫోజులు**
**సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్**



మహిళల వన్డే ప్రపంచకప్ ఛాంపియన్స్ అయిన భారత క్రికెట్ జట్టు ఆటగాళ్లు బుధవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిశారు. ఈ మేరకు ఢిల్లీలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. మోదీతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు.. నెట్టింట వైరల్‌గా మారాయి. ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టును ప్రధాని మోదీ ప్రశంసించారు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టులోని ఆటగాళ్లు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు. ఢిల్లీలోని ఆయన నివాసంలో ప్రధాని మోదీతో హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా సమావేశ-మైంది. ఈ సందర్భంగా వరల్డ్ కప్ విశేషాలపై చర్చించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇందులో ప్రత్యేకమైన జెర్సీని భారత టీమ్.. మోదీకి గిఫ్ట్‌గా ఇచ్చింది. ఆదివారం జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఫైనల్‌లో భారత్ విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగుల తేడాతో ఓడించి.. తొలిసారి టైటిల్ సాధించింది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించింది. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి కార్యాలయం.. భారత మహిళా క్రికెట్ జట్టుకు ఆహ్వానం పలికింది. ప్రధాని మోదీతో భేటీ అయ్యేందుకు అవకాశం కల్పించింది. దీంతో బుధవారం ఆటగాళ్లంతా వెళ్లి.. మోదీని కలిశారు. బుధవారం ముంబై నుంచి ఢిల్లీకి వెళ్లిన భారత మహిళల జట్టు.. సాయంత్రం ఢిల్లీలోని 7 లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి చేరుకుంది. అనంతరం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వరల్డ్‌కప్ ట్రోఫీతో ఫొటోలకు ఫోజులిచ్చింది. ఆ తర్వాత ప్రధాని మోదీ.. ప్రపంచ ఛాంపియన్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టీమిండియా ప్లేయర్లు.. తమ సంతకాలతో కూడిన 'నమో' జెర్సీని ప్రధానికి కానుకగా ఇచ్చారు. మహిళల వన్డే ప్రపంచకప్ టైటిల్ సాధించినందుకు.. క్రికెటర్లకు మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ టోర్నీలో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయిన తర్వాత.. పుంజుకున్న తీరు అద్భుతమని కొనియాడారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని.. ఆటతోనే అన్నింటికీ సమాధానం చెప్పారని ప్రశంసించారు. 'ఫిట్ ఇండియా' సందేశాన్ని దేశమంతా వ్యాప్తి చేయాలని.. ఈ సందర్భంగా మోదీ హర్మన్ ప్రీత్ సారథ్యంలోని భారత జట్టుకు పిలుపునిచ్చారు. ఊబకాయం వల్ల వచ్చే సమస్యలు, ఫిట్‌గా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం కల్పించాలని సూచించారు. మోదీ.. టీమిండియా ప్లేయర్లు సమావేశమైన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.






Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com